క్లుప్తంగా

ఎంపీడీవో ఆకస్మిక సందర్శన



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను గురువారం ఎంపీడీవో ఎంఏ.అలీం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం నర్సరీలో ఉన్న మొక్కల స్థితిగతులతో పాటు గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో చేస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో తిరిగి పర్యవేక్షించారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే ఎమ్మెల్యేపై విమర్శలు



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు ముస్తాఫా, శంకర్ నాయక్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, మారెల్లి రాజిరెడ్డి, పెద్దెల్లి ప్రకాశ్, బొమ్మక రాజేశ్, కళ్యాణి సింహాచలం, అల్లి శంకర్, సాంబమూర్తి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ సంతోష్‌నగర్ ఏరియాలో గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ దీక్షిత్ 150మందికి వివిధ వైద్యపరీక్షలు బీపీ, షుగర్, ఈసీజీ, గుండెకు సంబంధించిన తదితర పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి ఇన్‌చార్జి కిరణ్, కాలనీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, అనుము రాములు, కార్పొరేటర్ సాగంటి శంకర్, రాజేశం, మార్క రాజు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్లకార్డులతో నిరసన

గోదావరిఖని: కూలి రేట్లు పెంచాలని అడిగితే దొంగలుగా చిత్రీకరిస్తున్నారని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎంఏగౌస్ ఆరోపించారు. గురువారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. కూలి రేట్లు పెంచకుండా హోల్‌సేల్ వ్యాపారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీశ్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కన్వీనర్ సుభాష్

సుల్తానాబాద్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర మహాసభ ఈ నెల 30న హన్మకొండలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహాసభ ప్రచార కమిటీ కోఆర్డినేటర్లు మెరుగు సుభాష్, కొత్తపల్లి చిరంజీవి తెలిపారు. సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులతో కలిసి వారు పోస్టర్ ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం, వృత్తిలో నీతి శాస్త్రం అనే అంశాలపై 30న, డిసెంబర్ 1న హన్మకొండలోని హరిత హోటల్‌లో రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అత్యధిక మంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేశ్, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, మేకల తిరుపతిరెడ్డి, ఆవునూరి సత్యనారాయణ, వేపూరి తిరుపతి, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

గోదావరిఖనిటౌన్: తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా హోసూర్ కోర్టులో కన్నన్ అనే న్యాయవాదిని కోర్టు ఆవరణలో దుండగులు హత్య చేయడాన్ని నిరసిస్తూ స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, న్యాయవాదులు రామ్‌టెంకి శ్రీనివాస్, గోషిక ప్రకాశ్, ప్రవీణ్ కుమార్, లింగస్వామి, భానుకృష్ణ, వరలక్ష్మి పాల్గొన్నారు.

‘డబుల్’ అదృష్టవంతులెవరో?



నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు (ఫైల్)

- ఏడాది క్రితం లబ్ధిదారుల ఎంపిక
- ఇప్పటివరకు పూర్తికాని ఇళ్ల నిర్మాణం
- పాత జాబితా అందుబాటులో లేదంటున్న అధికారులు
- మళ్లీ దరఖాస్తు చేస్తే డ్రా పద్ధతిన ఎంపిక చేస్తామని ప్రకటన

రామగుండం: సుమారు ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసింది. పల్లెల్లో గ్రామసభలు నిర్వహించి తహసీల్దార్ సమక్షంలో లాటరీ పద్ధతిన ఈ ప్రక్రియ చేపట్టింది. లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా అంతర్గాంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రారంభించింది. ఏళ్లు దాటినా నిర్మాణాలు పూర్తికాలేదు. కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడం, ప్రభుత్వాలు మారడంతో పనుల్లో జాప్యమవుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేయలేదు. కానీ గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులపై వారి జాబితా అంటించారు. ఆ జాబితా గురించి ప్రస్తుత అధికారులను సంప్రదిస్తే జాబితా తమ వద్ద లేదంటున్నారు. ఆగ్రహించిన లబ్ధిదారులు గత మార్చిలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద టెంట్ వేసుకొని రిలే దీక్షలు చేశారు. స్పందించిన అధికారులు.. మళ్లీ దరఖాస్తు చేసుకుంటే డ్రా పద్ధతిన ఎంపికచేస్తామనడంతో వారిలో ఆందోళన మొదలైంది.

ఇంకా అసంపూర్తిగానే..

టీటీఎస్ అంతర్గాం, విలేజీ అంతర్గాం, గోలివాడ గ్రామాల్లోని అర్హులైన పేదల కోసం 80 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మిస్తున్నారు. బిల్లులు పెండింగ్ ఉండడంతోనే పనులు పూర్తిచేసేందుకు కాంట్రాక్టర్ వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. అంతర్గాం మండలంలో మొత్తం 14 పంచాయతీలు ఉన్నాయి. ఇందులోని కొన్ని గ్రామాల్లోని లబ్ధిదారులకే ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇంకా కొన్నిగ్రామాల్లో స్థలం ఎంపిక చేయలేదు. మరికొన్నింటిలో స్థలం అందుబాటులో ఉన్నా ఇళ్ల నిర్మాణానికి అనువుగా లేక ప్రక్రియ అర్ధంతరంగా నిలిచిపోయింది.

ఆందోళన అవసరం లేదు



డబుల్‌బెడ్రూమ్ ఇళ్ల పథకంలో ఎంపిక కాని అర్హులను ఇందిరమ్మ గ్రామ కమిటీ సమక్షంలో ఎంపిక చేస్తాం. ఎంపికైన వారికి ఇళ్ల స్థలాలు చూపించి రూ.5లక్షల నగదు చెల్లిస్తాం. నియోజకవర్గంలో 3,500 మంది ఎంపికకు ప్రభుత్వం అనుమతించింది. అంతర్గాం మండలంలోని కనీసం వెయ్యి మంది పేదలకు లబ్ధి చేకూరుతుంది.

– మక్కాన్‌సింగ్‌ఠాకూర్, ఎమ్మెల్యే, రామగుండం

కేశోరాం కాంట్రాక్టు కార్మికుల ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం మెయిన్ గేట్ ఎదుట గురువారం కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. కార్మికులకు రూ.52వేల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉదయం షిఫ్టు విధులకు వెళ్లే కార్మికులు, కార్మిక సంఘం నాయకులు గేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలపారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ విషయంలో యాజమాన్యం అన్యాయం చేయడం తగదని, ఈ విషయంలో యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించాలని కోరారు. యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి ఇచ్చిన పిలుపు మేరకు నాలుగురోజులుగా శాంతియుతంగా సమ్మె కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. నాయకులు బత్తిని సతీశ్, కండె స్వామి, తిరుపతి, లక్ష్మణ్, ప్రసాద్, సంపత్, రమేశ్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జామ్‌లో అంబులెన్స్



ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కున్న అంబులెన్స్

సుల్తానాబాద్: పట్టణంలోని కాల్వశ్రీరాంపూర్ క్రాస్‌రోడ్ వద్ద ట్రాఫిక్ జామ్‌లో అంబులెన్స్ ఇరుక్కుపోయింది. గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో ధాన్యం తరలిస్తున్న లారీలు జామ్ కావడంతో రహదారి వెంబడి వెళ్లే వాహనాలతో పాటు శ్రీరాంపూర్ నుంచి సుల్తానాబాద్ వచ్చే వాహనాలు నిలిచిపోయాయి. పెద్దపల్లి నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న అంబులెన్స్ అందులో చిక్కుకుపోయింది. అంబులెన్స్‌ను గమనించిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఇరువురు కలగజేసుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలకు ఓదెల, కాల్వశ్రీరాంపూర్, జమ్మికుంట, హుజురాబాద్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ కానిస్టేబుల్ అందుబాటులో ఉంటే ఇలాంటివి ఇబ్బందులు ఏర్పడవని స్థానికులు అంటున్నారు.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక



కాల్వశ్రీరాంపూర్: ప్రశంసిస్తున్న ఎంఈవో మహేశ్



ఎలిగేడు: అభినందిస్తున్న ఎంఈవో నరేంద్రచారి

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో మహేశ్ తెలిపారు. మొదటి స్థానంలో మల్యాల మోడల్ స్కూల్‌కు చెందిన ఆర్ సహస్ర, వర్షిణి, పి.సాయి, శివాణి, ఎస్.సంతోష్, ద్వితీయ స్థానంలో పెగడపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పి.రశ్మిత, ఎం.శ్రావణ్, పి.సాయిరాం నిలిచారు.

ఎలిగేడు: మండల స్థాయి సైన్స్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఎలిగేడు పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి నరేంద్ర చారి అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎలిగేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ నిర్వహణలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రావు, సైన్స్ టీచర్లు అరుణకుమారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కుమారస్వామి పాల్గొన్నారు.

రామగిరి: ముత్తారం మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. మండలంలోని అడవిశ్రీరాంపూర్, పోతారం, ముత్తారం, ఓడేడ్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పోటీలు నిర్వహించగా అడవిశ్రీరాంపూర్ విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో ఓదెలు సర్టిఫికెట్స్ అందించారు. ఉపాధ్యాయులు నారాయణరావు, బద్రి శ్రీనివాస్, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సీఎస్పీలో పోస్టర్ కలకలం

గోదావరిఖని: సింగరేణి రామగుండం డివిజన్-1 పరిధిలోని సీఎస్పీ గోడలపై వెలసిన వాల్ పోస్టర్లు కలకలం సృష్టించాయి. యూనియన్ నాయకులతో కలిసి కొందరు అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పోస్టర్లలో ముద్రించారు. ప్రైవేట్ లోడర్లతో కుమ్మక్కై అక్రమంగా బిల్లులు రాస్తున్నారని ఆరోపించారు. సీఎస్పీలో పనిచేసే కొందరు పోస్టర్లు వేశారనే ప్రచారం ఉంది. దీనిపై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ జరుపుతున్నారు. అయితే, తాము పనిచేస్తున్న ప్రాంత కార్మిక నాయకులు, అధికారులపై ఇలా పోస్టర్లు అంటించడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి.

• సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

జూలపల్లి: రాష్ట్ర సాంస్కృతిక కళాసారథి ఆధ్వర్యంలో కళాకారులు గురువారం మండలంలోని కుమ్మరికుంట, జూలపల్లి, కాచాపూర్ గ్రామాల్లో కళా ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు మల్లేశంగౌడ్, గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్, సలేంద్ర రాజన్న, వెంకటస్వామి, రేణుక, స్వప్న, సరిత, శ్రీవల్లి, సాయిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

• ప్రభుత్వ పథకాలపై ప్రచారం

కమాన్‌పూర్: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విజయోత్సవాలపై రాష్ట్ర సంస్కృతి కళాబృందం కళాకారులు గురువారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కొండ్ర వెంకన్న, రవీందర్, రమ, శ్రావణ్ పాల్గొన్నారు.

• హనుమాన్ విగ్రహానికి పూజలు

రామగుండం: బీ-పవర్‌హౌస్ ఎదుట ఉన్న కొండపై వెలసిన హనుమాన్ రాతి విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కౌశిక లత గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

• ప్రీస్కూల్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామ ఆదర్శ (మోడల్) అంగన్‌వాడీ కేంద్రంలోని 350 మంది చిన్నారులు, ప్రీస్కూల్ విద్యార్థులకు గురువారం సీడీపీవో అలేఖ్యపటేల్ యూనిఫాం అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి, ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం టీచర్ పెండ్యాల విమలమ్మ పాల్గొన్నారు.

• స్వామివారికి వెండి బహూకరణ

పాలకుర్తి: మండలంలోని వేంనూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం గ్రామానికి చెందిన పనాస శ్రీధర్-రమ్య దంపతులు వెండి బహూకరించారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఆలయంలో మూడో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. దీనిలో భాగంగా శ్రీధర్ దంపతులు 86 గ్రాముల వెండిని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

• హెచ్ఆర్‌సీఐ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని అక్బర్‌నగర్ గ్రామానికి చెందిన కొండల రాజేందర్‌కుమార్ ఇటీవల హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ఆర్‌సీఐ) జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. కాగా గురువారం కాలనీవాసులు రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. రాపోలు రవీందర్ రావు, ఎండీ.చాంద్‌పాషా, ఉప్పరి లక్ష్మణ్ ఉన్నారు.

• ఓదెలలో 90శాతం సర్వే పూర్తి

ఓదెల: మండలంలో సమగ్ర కుటుంబ సర్వే 90శాతం పూర్తయిందని ఎంపీడీవో తిరుపతి గురువారం తెలిపారు. మండలంలోని 22 గ్రామాల్లో 102మంది ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

• సామాజిక సేవలో వికాస తరంగిణి

సుల్తానాబాద్: సామాజిక సేవలు నిర్వహిస్తూ సమాజంలో వికాస తరంగిణి కీలక పాత్ర పోషిస్తోందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమరవెల్లి భాస్కర్ అన్నారు. సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో గురువారం ఔషధ గుళికలు పంపిణీ చేశారు. భాస్కర్ మాట్లాడుతూ 16ఏళ్లలోపు పిల్లలకు ఈ మందు వినియోగిస్తే జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సుల్తానాబాద్ వికాస తరంగిణిశాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, కోఆర్డినేటర్లు పాదిళ్ల రమేశ్, గొట్టం రమేశ్, గసిగంటి రవీందర్, ప్రసాద్, జూపాక స్వామి పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలు విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎన్టీపీసీలో ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం 3వ మహాసభను విజయవంతం చేయాలని సీఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి కోరారు. ఆర్జీ-2ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో గురువారం నాయకులతో కలిసి మహాసభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. మహాసభలో అన్నివర్గాల ప్రజలు, కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు చల్లూరి లక్ష్మణ్, రవి, ఎండీ రషీద్‌ఖాన్, రాజు, శంకర్, భూమన్న, వెంకటనర్సయ్య, సారంగం పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం శివాలయంలో రుద్రాభిషేకం, అన్నపూజ చేశారు. ప్రతీ కార్తీకమాసంలో పలు కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. ప్రత్యేక పూజల్లో రైస్‌మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నగునూరి అశోక్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి ప్రసాద్, మారుతి, సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

నాన్‌వెజ్ షాపులు ఒకే దగ్గర ఏర్పాటు చేయాలి

రామగిరి: ఆర్జీ-3 ఏరియా సెంటినరికాలనీలోని నాన్‌వెజ్ షాపులను ఒకే దగ్గర ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సెంటినరికాలనీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నిర్మించిన నాన్‌వెజ్ దుకాణ సముదాయం నిరుపయోగంగా మారిందన్నారు. వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు శ్రీకాంత్, జానీ, సంతు, బాలయ్య, శంకర్ పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ బాల పురస్కార్ అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న కౌశిక్

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల రోడ్డుకు చెందిన ఏగోళపు కౌశిక్, జ్యోతికకు జాతీయ ఉత్తమ బాల పురస్కార్ అవార్డును మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవంలో భాగంగా ఉత్తమ జాతీయ బాల పురస్కార్ అవార్డుతో పాటు సర్టిఫికెట్ అందించి సత్కరించారు. కరోనా విపత్కర పరిస్థితిలో ఇతర రాష్ట్రాలకు వెళ్లే వారికి కౌశిక్, జ్యోతిక అన్నదానం చేయడంతో పాటు ఆర్థికసాయం అందజేశారు. పుట్టినరోజును కాదని దానికయ్యే ఖర్చులు తల్లిదండ్రుల దగ్గర తీసుకొని పేదవారికి నిత్యావసరాలు అందజేయడంతో వారిని గుర్తించి అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో కోతులగుంపు గురువారం హంగామా సృష్టించింది. స్థానికంగా ఉన్నవాటితోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొందరు కోతులను బుధవారం రాత్రి తీసుకొచ్చి ఇక్కడ వదిలి వెళ్లిపోయారు. దీంతో పదుల సంఖ్యలోని వానరాలు రహదారులు, ఇళ్లపై చేరి కిష్కింధ కాండను తలపించాయి. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లాయి. వాహనదారులు, విద్యార్థులు, స్థానికులు వాటిని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. కోతుల బెడదను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

బొగ్గు ఉత్పత్తి, రవాణా తీరు పరిశీలన



ఓసీపీ-3 సందర్శనలో డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టును ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం సందర్శించారు. వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. క్వారీ లోపలికి దిగి పైలట్ క్వారీలో బొగ్గు ఉత్పత్తి, రవాణా తీరును తెలుసుకున్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సూచించారు. డైరెక్టర్ వెంట ఆర్జీ-2 జీఎం వెంకటయ్య, ఎస్టేట్ జీఎం రాధాకృష్ణ, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, మేనేజర్ భారత్‌కుమార్, సర్వే అధికారి నర్సింగరావు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే నిర్మాణాత్మక సమావేశం



ప్రతినిధులతో చర్చిస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

రామగిరి: కార్మికుల సమస్యల పరిష్కారానికే ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు, ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డితో పలు సమస్యలపై చర్చించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో వివిధ హోదాల్లో ఉన్న ఖాళీలను ఏపీఏ ఉద్యోగులతో భర్తీ చేయడం, ఓసీపీ-2లోని డంపర్లు, డోజర్లలో ఏసీల మరమ్మతు, సెంటినరికాలనీ నుంచి గోదావరిఖని వరకు ఉన్న రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించడం, సెంటినరికాలనీలో కార్మికులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, ఏపీఏలో ఆర్‌వో ప్లాంట్, జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల ఉద్యోగుల కోసం నూతన ఫర్నిచర్, ప్రత్యేక గదులు ఏర్పాటు చేయడం, కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించడం, ఈపీ ఆపరేటర్లకు గ్రేడ్ పదోన్నతి కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జీఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారులు కె.నాగేశ్వరరావు, సీ.హెచ్.వెంకటరమణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు తిరుపతి, రామారావు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



పెద్దపల్లిరూరల్: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డైరెక్టర్

పెద్దపల్లిరూరల్: మత్స్యకారులకు అవసరమైన పరికరాలు, వాహనాలను ప్రభుత్వం రాయితీపై అందించి అండగా నిలవాలని పెద్దపల్లి మత్స్యకార సంఘ డైరెక్టర్ కందుల శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ తీగల గోవిందుతో కలిసి ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు. నిరుపేద మత్స్యకారులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం నివ్వాలని కోరారు. కార్యక్రమంలో హన్మంతునిపేట ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలో మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం జెండా ఆవిష్కరించారు.

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌లో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సంఘ భవనం వద్ద అధ్యక్షుడు కనకట్ల స్వామి జెండావిష్కరణ చేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు జెట్టి సతీశ్, తీగెల రమేశ్, వెంకటేశం, కొండయ్య, చిక్కుడు స్వామి, దావల్ల రాజయ్య ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లిలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు. సహకార జెండా ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు లచ్చయ్య, డైరెక్టర్లు దినేశ్, మహేశ్, సంపత్, తిరుపతి, కనుకయ్య పాల్గొన్నారు.

అవసరం మేరకే యాంటీ బయాటిక్స్ వాడాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్

కోల్‌సిటీ: యాంటీ బయాటిక్స్‌ను విచ్చలవిడిగా ఉపయోగిస్తే భవిష్యత్‌లో కొత్త రుగ్మతలు తలెత్తుతాయని గోదావరిఖని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(సిమ్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ అన్నారు. ప్రపంచ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా గురువారం వైద్య కళాశాలలో వివిధ విభాగాల వైద్యులు, మెడికోలకు అవగాహన కల్పించారు. మైక్రో బయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఓబులేశ్ మందుల వినియోగంపై వివరించారు. ప్రతినిధులు అనంతబాబు, అశోక్, అరుణ పాల్గొన్నారు.